# పిలిచెను




## CALLED

**నిత్యత్వము నుండి నిత్యత్వమునకు** | **పిలిచెను** | **రెండవ పాఠము**

జీవించు ప్రాణులందరిలో ఆదాము మొదటి వాడు అందు చేతనే అతడు కలిగి యుండిన లక్షణములు జీవించు ప్రాణులందరికి ప్రమాణమాయెను. అతని యొక్క మానసిక, భౌతిక స్వరూపమును మనము ధరించుదుము. "మంటి నుండి పుట్టిన వాడెట్టివాడో మంటి నుండి పుట్టిన వారును అట్టివారే. పరలోక సంబంధి ఎట్టివాడో పరలోక సంబంధులును అట్టి వారే" అని అపొస్తలుడైన పౌలు చెప్పెను. ఈ పాత్రలో ఆదాము ప్రకృతి సంబంధియైన మనిషికి శిరస్సుగా నున్నాడు (1 కొరింథీ. 15:45-49 రోమా. 5:14).

యేసు క్రీస్తు కూడ కొందరికి శిరస్సుగా ఉండిన దానిని బట్టి ఆదాము క్రీస్తును పోలియున్నాడు. ఒక ఆత్మీయ పరిధికిని, ఈ లోకములో ప్రస్తుతము జీవించు చుండగనే తిరిగి జన్మించిన ఒక జనమునకును క్రీస్తు శిరస్సైయున్నాడు. క్రైస్తవులు "క్రీస్తునందు పరలోక సంబంధమైన స్థలములో" కూర్చొనియున్నారు (ఎఫెసీ. 2:7).

ఆదాము సమస్యలోపడి, అతని స్వభావముతో పుట్టిన జీవించు ప్రాణులందరును, భౌతికమైనట్టియు ఆత్మసంబంధమైనట్టియునైన సమస్యలు అనుభవించుటకు కారకుడాయెను. మనలను కుమారులనుగా కలిగి యుండునట్లు దేవుడు తన సంకల్పమును కొనసాగించుటకు మన భౌతిక మరణము కూడ అవసరమే.

*"ఆదామునందు అందరును ఏలాగు మృతిపొందుచున్నారో, అలాగుననే అందరును క్రీస్తునందు బ్రతికింపబడుదురు."   1 కొరింథీ. 15:22*

పొరపాటు ఎట్లు జరిగినది? మనమెరిగినట్లు, మంచి చెడ్డల తెలివిని తమ మానసిక శక్తులలో ఒక భాగముగా కలిగియుండినవారిగా దేవుడు ఆదాము హవ్వలను సృష్టింపలేదు. మన భౌతిక దేహములలో ఈ జ్ఞానమును మనము కలిగియుండుట దేవుడు కోరలేదు. ఏలయనగా, మనము ఎల్లవేళలా మంచినే ఎన్నుకొనలేము. దానికి ప్రత్యామ్నాయము (alternate)గా చెడునే ఎన్ను కొందుము. అదే పాపము. ఆదాము హవ్వలకు అనుగ్రహించక దేవుడు ఒక ఆశీర్వాదమును నిలిపెనని సాతాను వారిని ఒప్పించెను. తత్ఫలితముగా వారు, దేవుడు నేరుగా ఇచ్చిన ఆజ్ఞనుమీరి మంచి చెడ్డల తెలివిని పొందిరి. దయచేసి, ఆదికాండము 3వ అధ్యాయము చదువుము. సాధార ణముగా జన్మించిన ప్రజలందరికి ఆదాము శిరస్సైనందున, ప్రతి ఒక్క సాధారణ శిశువు (normal child) మంచి చెడ్డల తెలివిని అభివృద్ధిచేసుకొను శక్తిసామర్థ్యముల (potential)తో పుట్టును.






దేవునికి అవిధేయుడైనప్పుడు ఆదాము పాపము చేసెను. మరియు, అతని పాపము అతనిని దేవుని నుండి వేరు చేసినది. మరణము అనగా ఎడబాటు. అంతే కాక, దేవుని సంకల్పమునకు వేరుగా జీవించు నీచ స్థాయి జీవితమును అది నిర్వచించును (ఎఫెసీ. 2:1-3). ఆదాము ద్వారా పాపమరణములు ఈ లోకములోనికి వచ్చెను. మనము పాపులుగా పుట్టితిమనియు, అందు వలన మరణము అందరికిని సంప్రాప్త మాయెననియు లేఖనములు చెప్పుటలేదు. "మనుష్యులందరును పాపము చేసినందున" మరణము అందరికిని సంప్రాప్తమాయెను. మానవులమైన మనమంతా ఆదాము స్వభావముతో జన్మించి యున్నాము. మంచి చెడ్డల తెలివిని కలిగియున్నాము. తత్ఫలితముగా పాపముచేసి, ఆత్మీయముగా మరణించుచున్నాము. యుక్తవయస్కుల మైనప్పుడు మనము తప్పక ఈ జ్ఞానమును ఉపయోగించుదుము. ఈ క్రింది లేఖనములో రోమాలోని క్రైస్తవులకు అపొస్తలుడైన పౌలు దీనినంతటిని వివరించు చున్నాడు.

*"ఇట్లుండగా ఒక మనుష్యుని ద్వారా పాపమును పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో, ఆలాగుననే మనుష్యు లందరు పాపము చేసినందున మరణము అందరికిని సంప్రాప్తమాయెను. ఏలయనగా ధర్మ శాస్త్రము వచ్చిన దనుక పాపము లోకములో ఉ ండెనుగాని ధర్మశాస్త్రము లేనప్పుడు పాపము ఆరోపింప బడదు. అయినను ఆదాము చేసిన అతి క్రమమును బోలి పాపము చేయని వారి మీద కూడా, ఆదాము మొదలుకొని మోషే వరకు మరణమేలెను. ఆదాము రాబోవు వానికి గురుతైయుండెను."   రోమా. 5:12-14*

పాపమరణములు లోకములో "ఆదామునందు" ఉన్న యుక్త వయస్కుల యొక్క సమస్యలు. తత్ఫలితముగా, మోషే ధర్మశాస్త్రము చేర్చబడినది. తమ పాపములను గూర్చి అది మానవులను ఒప్పింప జేసి మరి ఎక్కువగా వారిని దేవుని ఉగ్రత క్రిందికి తెచ్చెను. లోకములో ఆదామునందు ఉన్నవారు కలిగియుండిన నాలుగు గొప్ప సమస్యలేవనగా పాపము, మరణము, ధర్మశాస్త్రము మరియు దేవునిఉగ్రత. దయచేసి,
రోమా. 5:12-21 చదువుము. మానవ సమస్యలను దేవుడు ఎరిగి యుండెను. కావున, ఆయన తన పిల్లలను అభివృద్ధి చేసుకొనగలుగునట్లు ఒక క్రొత్త పరిధిని సిద్ధపరచుటకు యుక్త కాలమున క్రీస్తును ఈ లోకములోనికి పంపెను.

యేసుక్రీస్తు కూడా ఆదాము యొక్క స్వభావములోనే జన్మించి యుండెను. మంచిచెడ్డల తెలివిని ఆయన కలిగి యుండెను. మరియు, ఆయన మోషే ధర్మశాస్త్రము క్రింద జీవించియుండెను. అయినను, ఆయన ఎన్నడును చెడును ఎన్నుకొనలేదు. ఒక్కమారయినను చెడును ఎన్నుకొనలేదు. ఈ కారణముచేత ఆదాము స్వభావములో జన్మించిన వారమైన మిగిలిన మన అందరి పాపముల కొరకు బలియగుటకు ఆయనకు అవకాశము (choice) ఈయబడెను. మేకులతో సిలువకుకొట్టి యూదానాయకులు ఆయనను చంపునట్లు యేసు ఈ అవకాశమును వినియోగించుకొనెను (యోహాను 10:18). ఆయన ఒక పాపివలె మరణించెను. అయితే, అది ఆయనయొక్క సొంత పాపములను బట్టిగాక మన పాపములను బట్టి జరిగినది. ఆయన మరణించి సమాధి చేయబడెను. అయితే, దేవుడాయనను సమాధి నుండి లేపెను (2 కొరింథి. 5:21).

ఆహా! యేసును దేవుడు ఎట్లు లేపెను? యేసు నేరుగా తన కుడిపార్శ్వముననే కూర్చుండుటకు దేవుడు క్రీస్తును లేపి "క్రీస్తునందు" అని పిలువబడు ఒక క్రొత్త ఆత్మీయ పరిధిపై ఆయనను శిరస్సుగా నియమించెను (ఎఫెసీ. 2:6). ఈ పరిధిలోనే యేసు క్రీస్తు ఇప్పుడు భూమి మీద దేవుని రాజ్యముపై




రాజుగా పాలించుచు ప్రధాన యాజకుడుగా పనిచేయుచున్నాడు (యోహాను 18:36-37; అపొ. కార్య. 2:32-36; హెబ్రీ. 4:4-16). సంఘము అనుమాట బయటికి పిలువబడిన వారని అర్థమిచ్చుచు న్నందునను, క్రీస్తు మనలను బయటికి పిలిచియుండినందునను, క్రైస్తవులమైన మనము క్రీస్తు సంఘమై యున్నాము (1 థెస్స. 2:14). క్రైస్తవులమైన మనము ఆదాముయొక్క మర్త్యస్వభావమును కలిగియుండినను యేసు క్రీస్తు యొక్క దైవిక స్వభావమును ఇప్పుడు మనము అభివృద్ధి చేసుకొనగలము (2 పేతురు 1:4). మనము దేవుని క్రొత్త నిబంధనను అంగీకరించిన యెడల "క్రీస్తులోని" ఆశీర్వాదముల బట్టి క్రీస్తు సారూప్యములోనికి మన వ్యక్తిత్వములను మార్చుకొనగలము (హెబ్రీ. 10:16-17).

లోకమను పరిధిలోని యుక్తవయస్కులైన వారికి దేవుడు అనుగ్రహించు దానినంతటిని బాగుగా క్లుప్తీకరించుటకు అపొస్తలుడైన పౌలు "పిలిచెను" అనుమాటను వాడెను. "మరియు ఎవరిని ముందుగా నిర్ణయించెనో వారిని దేవుడు పిలిచెను"ని అతడు
చెప్పెను (రోమా. 8:30). లోకము నందు సాతాను పరిపాలన క్రిందనున్న వారిని యేసు క్రీస్తు యొక్క సువార్త ద్వారా ఆయన పిలుచును.

*"మీరీలాగున రక్షింపబడి మన ప్రభువైన యేసు క్రీస్తు యొక్క మహిమను పొందవలెనని, ఆయన మా సువార్తవలన మిమ్మును పిలిచెను."*

*2 థెస్స. 2:14*

దేవునిరాజ్యచరిత్ర మరియు క్రీస్తు యొక్క మరణ, సమాధి, పునరుత్థానములే సువార్త లేక మంచివార్త. ఈ సువార్త లోకములోని మనుష్యులలో విశ్వాసమును పుట్టించును (2 కొరింథీ. 15:1-5). దేవుని రాజ్యమందును మరియు సిలువగాథ యందును వారి కుండిన విశ్వాసము క్రొత్తజన్మలోనికి వారిని నడిపించును (అపొ. కార్య. 8:12; 20:21). వారు మారుమనస్సు పొంది, యేసు యొక్క మరణ, సమాధి, పునరుత్థానములలో బాప్తిస్మమందు ఆయనతో సంయుక్తులైనప్పుడు ఇది సంభవించును (అపొ. కార్య. 2:38). దేవుని రాజ్యములోని జీవమును అనుభవించుటకు యుక్తవయస్కులైన ప్రతి ఒక్కరును తప్పక తిరిగి జన్మింపవలెను (యోహాను 3:3-6). వారు ఇప్పుడే యేసు యొక్క రాజ్యములోనికి తప్పక బదిలీ (transfer) కాబడవలసిన వారై యున్నారు (కొలొస్స. 1:13)

మనస్సు యొక్క మార్పును మారుమనస్సు అనవచ్చును. దేవుని రాజ్యములో దేవుని కుమారుల విశిష్ఠ పాత్రను గూర్చిన సందేశమును ప్రజలు విని, నమ్మిన తరువాతనే అది సంభవించును. మనుష్యులు ఏమి కావలెనని సృష్టింపబడిరో అదే కావలయునని వారు నిర్ణయించు కొనవలసియున్నది. లోకములోని మనుష్యుల యొక్క మనస్సులలో మారుమనస్సు సంభవించిన తరువాత నూతన జన్మ యొక్క, ప్రక్రియలోని మిగిలినదంతయు బాప్తిస్మమందు వారికొరకు సంభవించును. "కాబట్టి తండ్రి మహిమ వలన క్రీస్తు మృతులలోనుండి ఏలాగు లేపబడెనో అలాగే మనమును నూతన జీవమును పొందినవారమై నడుచుకొనునట్లు, మనము బాప్తిస్మము వలన మరణములో పాలుపొందుటకై ఆయనతో కూడా పాతిపెట్టబడితిమి" అని పౌలు చెప్పెను. దయచేసి, రోమా. 6:11 చదువుము. బాప్తిస్మము పాపక్షమాపణ నిమిత్తము. అపొస్తలుడైన పౌలు కూడ గతములో తాను చేసిన తన పాపముల నుండి విడుదల పొందుటకు నీళ్లలో సంభవించు ఈ సమాధికి విధేయుడాయెను (అపొ. కార్య. 22:16). ఈ పాఠమును చదివి అర్థము చేసుకొనగలిగిన స్థాయికి ఎదిగినవారు సాధారణముగా మంచిచెడ్డల తెలివిని ఈపాటికే సాధకము చేసికొని యుండగల ఈడు గలవారైయుందురు. వారు మంచిని ఎన్నుకొనియున్నారు. కాని, చెడును కూడ వారు ఎన్నుకొనియున్నారు. అది పాపము. మరియు, పాపము వారికి ఆత్మీయ మరణము తెచ్చినది. దేవుని బిడ్డలుగా ఉండుటకు దేవుడు వారిని సృష్టించియున్నందున దేవుడు ఈ ప్రజలకు సువార్త ద్వారా పిలుపునిచ్చియున్నాడు. ఎవరును నశింపవలెనని దేవుడు యిచ్ఛయించుటలేదు. (2 పేతురు 3:9).

మన కాలములోని రెండు అతిగొప్ప దృగ్విషయములు (The two greatest phenomea) ఏవనగా, దేవుడు మనకొక "క్రీస్తునందు" అను నూతన పరిధిని అనుగ్రహించుట మరియు, నూతన జన్మద్వారా లోకము అను పరిధిలోనుండి బదిలీ (transfer)యగుట. ఒకవేళ మీరు ఇంకను క్రైస్తవులు కానియెడల మీరిప్పుడే సువార్తద్వారా పిలువబడుచున్నారు.

మన తదుపరి పాఠములో **క్రొత్త నిబంధనను** గూర్చి మనము ఆలోచించుదము.

**A. సరియైన జవాబు క్రింద గీత గీయుము.**

**1. మానవాళికి మరణము సంప్రాప్తమవుటకు హేతువు.**
- a. మానవులు పాపముతో పుట్టిరి.
- b. అందరును పాపము చేసిరి.

**2. మరణమనగా మన దేహముల నుండి మన ఆత్మలు ఎడబాటు చెందుట. అయితే, అది వివరించు ఇంకొక విషయమేమనగా:**
- a. దేవుని నుండి వేరయిన యొక నీచస్థాయి జీవితము.
- b. పుట్టినప్పుడు పిల్లలు కలిగియుండు స్థితి.

**3. ఆదాము హవ్వలు ఎట్లు నిర్మింపబడిరనగా.**
- a. మంచి చెడ్డల తెలివి కలిగియుండిన వారుగా.
- b. మంచి చెడ్డల తెలివి లేకుండగా.

**4. ఆదాము క్రీస్తుకు గురుతై యుండుటకు హేతవు.**
- a. అతడు లోకములోనికి ముందుగా వచ్చెను.
- b. వారిరువురును రెండు విధములైన ప్రజలను సూచించుదురు.

**5. దేవుని యొక్క రాజ్యములోని జీవితమును అనుభవించుటకు ఈడు వచ్చిన ప్రతి వ్యక్తి తప్పక చేయవలసినదేమనగా.**
- a. తిరిగి జన్మింపవలెను.
- b. సువార్తను విని, మారుమనస్సు పొందవలెను.

**B. ఈ పాఠములో ఎత్తి వ్రాయబడిన లేఖనముల నుండి ఖాళీలను పూరింపుము.**

1. “పరలోకసంబంధి యెట్టివాడో .................................................................................అట్టివారే.”
2. “మనము ...................................................................................వలన (క్రీస్తు) మరణములో పాలు పొందుటకై ఆయనతో కూడ పాతిపెట్టబడితిమి.”
3. “ .......................................................................యొక్క మహిమను పొందవలెనని ఆయన మా సువార్త ద్వారా మిమ్మును పిలిచెను.”
4. “మనుష్యులందరు ...................................................................................... చేసినందున, మరణము అందరికిని సంప్రాప్తమాయెను”
5. “మరియు ఎవరిని ముందుగా నిర్ణయించెనో వారిని.................................................................”

**C. సత్యమా? అసత్యమా? దయచేసి, సరియైన జవాబుకు టిక్కు పెట్టుము.**

| | | | |
|---|---|---|---|
| 1. | మనము మంచిచెడ్డల తెలివిని కలిగియుండ వలెనని దేవుడు కోరియుండలేదు. | (సత్యము) | (అసత్యము) |
| 2. | యేసు లోకము అను పరిధిని పాలించును. | (సత్యము) | (అసత్యము) |
| 3. | మనుష్యులందరు పాపము చేసియున్నందున మరణము అందరికి సంప్రాప్తమాయెను. | (సత్యము) | (అసత్యము) |
| 4. | యేసు వచ్చుటకు పూర్వము మానవాళి కలిగియుండిన నాలుగు గొప్ప సమస్యలలో మోషే ధర్మశాస్త్రము ఒకటి. | (సత్యము) | (అసత్యము) |
| 5. | యేసు యొక్క చిత్తమునకు వ్యతిరేకముగా యూదా నాయకులు ఆయనను చంపిరి. | (సత్యము) | (అసత్యము) |
| 6. | క్రొత్తగా జన్మించినప్పుడు క్రైస్తవులు మంచిచెడ్డల తెలివి నుండి విడుదల పొందిరి. | (సత్యము) | (అసత్యము) |
| 7. | లోకములోని మనుష్యులను సువార్త ద్వారా దేవుడు పిలుచుచున్నాడు. | (సత్యము) | (అసత్యము) |
| 8. | లోకములో “ఆదామునందు” ఉన్న యుక్తవయస్కులైన మనుష్యుల యజమాని పాపము. | (సత్యము) | (అసత్యము) |
| 9. | క్రొత్తగా జన్మించుటకు అవసరమైనదంతయు నమ్మిక మరియు మారుమనస్సు. | (సత్యము) | (అసత్యము) |
| 10. | ఈ కోర్సు పూర్తి చేయగల ఈడు వచ్చినవారు పాపము చేసియుండవచ్చు. | (సత్యము) | (అసత్యము) |

ఈ కోర్సును పూర్తిచేయగోరు వారు మాకు వ్రాయండి మీరు పూర్తిచేసిన ప్రశ్నావళి మాకు పంపిన యెడల వాటిని దిద్ది తిరిగి మీకు పంపగలము.